HICON SERIES

CLASS 4 TERM-1

# తెలుగు భారతి

## LESSON 3






CLICK HERE TO ACTIVATE

LESSON

# 3. డబ్బులు కాసే చెట్టు



అనగనగా ఒక ఊరు. ఆఊరిలో నాంచారమ్మ అనే ఒక నిరుపేద విధవరాలు ఉండేది. ఆమెకు తన ఇంటి ముందు ఒక మునగ చెట్టు ఉండేది. ఆ చెట్టుకు కాసే మునగకాయలు అమ్ముకొని జీవనం సాగిస్తూ ఉండేది. కానీ ఆమెకు ధనవంతురాలు కావాలని కోరిక ఉండేది. ఇంత కష్టపడి చాలీచాలని డబ్బులు ఎందుకు సంపాదించాలి ? ఊరకనే డబ్బులు రావచ్చుగా ! అని అనుకుంటుండేది. ఎప్పుడైనా నాకు దైవం కనబడితే కష్టపడకుండా డబ్బులు సంపాదించే వరము ఇమ్మని కోరుకుంటాను అనుకునేది.

ఒక రోజు మునక్కాయలు అమ్ముకొని ఇంటికి తిరిగి వస్తుండగా ఒక ముని ఎదురయ్యాడు. నాంచారమ్మ ఆ ఋషిని పలకరించి తన కోరిక తీరే వరము ఇవ్వమని అడిగింది. అప్పుడా ఋషి ఏమిటి నీ కోరిక ? అని అడిగాడు. నేను రోజంతా తిరిగి ఈ మునక్కాయలు అమ్ముతుంటే రోజుకు రూపాయి వస్తుంది. కానీ నేను ధనవంతురాలుగా ఉండాలని కోరికగా ఉంది అని చెప్పింది. దానికి అతడు నవ్వి..... అలాగనుకుంటే నేనూ ధనవంతుడుగా ఉండేవాడిని, కానీ ధనంతో చాలా తగాదాలు ఉంటాయి అని చెప్పాడు. దానికి నాంచారమ్మ అంగీకరించక తాను కోరిన వరము ఇవ్వమని పట్టుబట్టింది. ఋషి "సరే... ఇచ్చాను" పొమ్మన్నాడు.

నాంచారమ్మ సంతోషంగా ఇంటికి చేరింది. ఇంటి పని ముగించుకుని పడుకుంది. తర్వాత రోజు పొద్దున్నే మునక్కాయలు కోద్దామని చెట్టు దగ్గరకు వెళ్లింది. చెట్టు క్రింద ఒక రూపాయి పడి ఉంది. ఎక్కడిదబ్బా ఈ రూపాయి.... అని ఆశ్చర్యంగా తీసుకుంది. చెట్టుపైకి చూచేసరికి..... విచిత్రం ! మునక్కాయలు ఉండాల్సిన చెట్టునిండా రూపాయి నాణేలు ఉన్నాయి. ఆమె ఆనందానికి అవధుల్లేవు.



ఈ విషయం ఊరంతా తెలిసింది. ఇంకేముంది ఊరు ఊరంతా చెట్టు క్రింద పోగయి రూపాయిల కోసం ఒకరిని ఒకరు నెట్టుకోసాగారు. రూపాయిలన్నీ కోసుకున్న తర్వాత, కొందరు రూపాయిలు కాసే చెట్టును మనం కూడా నాటుకుందామని కొమ్మలను నరుక్కొని వెళ్లారు. చివరకు మోడుగా ఉన్న మొద్దు తప్ప రూపాయిలు మిగలలేదు నాంచారమ్మకు. కనీసం చెట్టైనా వుంటే, దానికి కాసే మునక్కాయలు అమ్ముకొని జీవనం సాగించేదాన్ని, ఇప్పుడు చెట్టూ లేదు, రూపాయిలూ లేవని అక్కడే కూలబడింది నాంచారమ్మ.

నీతి : ఉన్నదానితో సంతృప్తితో ఉండాలి. దురాశ దుఃఖానికి చేటు.

## అభ్యాసము

I. అర్థాలు :

| | | |
|---|---|---|
| నిరుపేద | = | చాలా పేద |
| విధవరాలు | = | భర్త చనిపోయిన స్త్రీ |
| జీవనం | = | బ్రతుకు |
| దైవం | = | దేవుడు |
| వరము | = | కోరిక |
| ముని | = | ఋషి |
| రోజంతా | = | పూర్తి రోజు |
| తగాదాలు | = | పోట్లాటలు |
| అంగీకరించక | = | ఒప్పుకొనక |

II. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో జవాబులు వ్రాయండి.

1. నాంచారమ్మ ఎక్కడ ఉండేది ? ఆమెకు ఎలాంటి కోరిక ఉండేది ?
2. మునక్కాయలు అమ్మితే ఆమెకు ఎంత వచ్చేది ?
3. నాంచారమ్మకు వరము ఎవరు ఇచ్చారు ?
4. మునక్కాయల చెట్టు నిండా ఏమి ఉన్నాయి ?
5. ఊరు ఊరంతా ఎక్కడ పోగయ్యారు ?

III. క్రింది ఖాళీలను పూరించండి.

1. నాంచారమ్మ అనే ఒక నిరుపేద ______________ ఉండేది.
2. ఆమెకు ______________ కావాలని కోరిక ఉండేది.
3. ______________ " సరే... ఇచ్చాను " పొమ్మన్నాడు.
4. ఆమె ______________ కి అవధుల్లేవు.
5. ఈ ______________ ఊరంతా తెలిసింది.

IV. బహువచనాలు వ్రాయండి.

1. ఊరు – ______________
2. విధవరాలు – ______________
3. ధనవంతురాలు – ______________
4. దైవం – ______________

V. వ్యతిరేకపదాలు వ్రాయండి.

1. పేద × ______________
2. అమ్ము × ______________
3. వరము × ______________
4. ముగించు × ______________

VI. క్రింది పదాలతో సొంతవాక్యాలు వ్రాయండి.

1. నిరుపేద : ..................................................

..................................................

2. వరము : ..................................................

..................................................

3. పట్టుబట్టు : ..................................................

..................................................

4. ఆశ్చర్యం : ..................................................

..................................................

5. కూలబడు : ..................................................

..................................................

VII. సరైన సమాధానం గల అక్షరాన్ని బ్రాకెట్టులో వ్రాయండి.

1. నాంచారమ్మ ఈ చెట్ల కాయలను అమ్మేది. ( )

(క) మామిడి (గ) మునగ (చ) అరటి

2. ఆమెకు వరము ఇచ్చినవారు. ( )

(క) దేవుడు (గ) దేవత (చ) ముని

3. చెట్టుకు ఉన్నవి ఎన్ని రూపాయిల నాణేలు ? ( )

(క) ఒక రూపాయి (గ) రెండు రూపాయిలు (చ) ఐదు రూపాయిలు

4. చివరకు కూలబడింది ఎవరు ? ( )

(క) ముని (గ) ఊరి జనం (చ) నాంచారమ్మ

VIII. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. నాంచారమ్మ ఎలా జీవనం సాగించేది ?
2. దైవాన్ని ఏమి కోరుకోవాలని అనుకున్నది ?
3. ముని ఎప్పుడు ఆమెకు వరము ఇచ్చాడు ?
4. ఈ కథలోని నీతి ఏమిటి ?

## వ్యాకరణము

ఈ పాఠంలో వచ్చిన నామవాచకాలను వ్రాయండి.

1. ______________ 2. ______________

3. ______________ 4. ______________

5. ______________ 6. ______________

7. ______________ 8. ______________

9. ______________